# నలంద''లో..

## ఎస్ఏ -2 ర్యాంకర్లకు మెడల్స్ అందజేత.

### - పాల్గొన్న యాజమాన్యం ప్రసాద్, సాగర్.

వేగుచుక్క న్యూస్,ఆర్మూర్, ఏప్రిల్ 26: పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్లో ఎస్ఏ -2 వార్షిక పరీక్షల్లో, 2023-24 విద్యా సంవత్సరం నిర్వహించిన అన్ని రకాల పరీక్షల్లో అత్యధిక మార్కులను సాధించిన ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు యాజమాన్యం సమక్షంలో శుక్రవారం మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినటువంటి మొదటి ముగ్గురితో పాటు ఓవరాల్ టాపర్స్ ని ముగ్గురిని ఎంపిక చేసి ప్రతి తరగతి నుండి ఆరుగురు విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్ మాట్లాడుతూ, పాఠశాలలో అత్యాధునిక విద్యా విధానాలను అవలంబించడంతో పాటుగా భవిష్యత్తులో విద్యార్థులు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిడానికి కృషి చేస్తున్నామని అన్నారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా రెండవ తరగతి నుండే ఒలంపియాడ్, ఐఐటీ ని



బోధిస్తున్నామని  తెలుపుటకు గర్వపడుతున్నాం అన్నారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరం ఎల్లవేళలా మాకు ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు అదేవిధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహమే రాబోయే రోజుల్లో కూడా అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

















